www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 19 డిసెంబర్ 2022
5
తిరుపతి





ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న కస్తూర్బా చైర్మన్ పిసి రాయల్

తిరుపతి నుంచే పవన్ పోటీ..?

గెలుపే ధ్యేయం



ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుపతి నియోజకవర్గం నుంచి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పోటీ చేయనున్నారు. ఈమేరకు పార్టీవర్గాలు కూడా గట్టిగా సూచించినట్లు సమాచారం.. 2024 ఎన్నికల్లో మూడు ప్రాంతాలు పవన్ కళ్యాణ్ ఎంచుకున్నప్పటికీ తిరుపతి వైపే పవన్ మొగ్గుచూపునట్లు తెలుస్తోంది. ఈసారి ఎన్నికల్లో గట్టి దెబ్బ కొట్టాలన్న కతనిశ్చయంతో పవన్ ఉన్నారు. అందుకే పక్కా వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. ముందుగా తాను పోటీ చేయబోయే నియోజకవర్గం ఎంచుకోవాలని భావిస్తున్నారు.

ఏ నియోజకవర్గమైతే పార్టీతో పాటు తనకు మైలేజ్ వస్తుందని ఆరా తీస్తున్నారు. ఆ బాధ్యతను ఓసర్వే సంస్థకు అప్పగించారు. పవన్ రాజకీయ విమర్శలు చేసిన ప్రతీసారి గెలుపు అనే టాపిక్ బయటకు వస్తోంది. ముందు ఎమ్మెల్యేగా గెలిచి మాట్లాడాలని రాజకీయ ప్రత్యర్థులు సవాల్ చేస్తున్నారు. గతఎన్నికల్లో పవన్ గాజువాక, భీమవరంల నుంచి పోటీచేశారు. రెండుచోట్ల తక్కువ మెజార్టీతోనే ఓడిపోయారు. నేరుగా వచ్చి పోటీ చేయడంతో ఓటమే ఎదురైంది. అందుకే ఈ సారి ముందస్తుగా స్టడీ చేసి పోటీకి దిగాలని డిసైడ్ అయ్యారు. ఏ నియోజకవర్గమైతే సేఫ్? అక్కడ ప్రత్యర్థి పార్టీల బలం? బలహీనతలు తెలుసుకునే పనిలో పవన్ ఉన్నారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా తమ నియోజకవర్గాల నుంచి పోటీచేయాలని పార్టీ అభ్యర్థులు కోరుతున్నారు. ప్రధానంగా ఉభయగోదావరి జిల్లాలతో పాటు విశాఖ నుంచి ఎక్కువగా ఆహ్వానాలు అందుతున్నాయి.

అయితే పవన్ ఈసారి ఒక నియోజకవర్గం నుంచి మాత్రమే బరిలో దిగుతారని టాక్ నడుస్తోంది. గతంలో మాదిరిగా రెండు నియోజకవర్గాల్లో పోటీచేయడం అంటే ప్రచారం, ఇతరత్రా భారం, రాష్ట్రవ్యాప్తంగా మిగతా నియోజకవర్గాల ఫోకస్ పెట్టాల్సి ఉండడంతో ఒక్క నియోజకవర్గాన్నే ఎంచుకోవాలని ఆయన చూస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. అందుకే ఓ సర్వే సంస్థకు నియోజకవర్గ ఎంపిక బాధ్యత అప్పగించారని.. పనిలో పనిగా అభిమానులు కార్యకర్తలు, ఓట్లుగా మార్చడం ఎలా అన్నదానిపై కూడా సదరు సంస్థ సర్వే చేస్తున్నట్టు తెలుస్తోంది. గత ఎన్నికల్లో లక్షలాది మంది అభిమానులు పవన్ ను ఫాలో అయ్యారు. కానీ ఎన్నికల ఫలితాల్లో మాత్రం ఆస్థాయి విజయాలు దక్కలేదు. అందుకే పవన్ చాలా సందర్భాల్లో మీ అభిమానం.. అభిమానం వరకేఉండిపోయిందని.. ఓట్లు రూపంలో మారలేదని గుర్తుచేశారు. అందుకే ఈసారి స్లోగన్‌ను అభిమానుల్లోకి బలంగా పంపించడం ఎలా? అన్నదానిపై వర్కవుట్ చేస్తున్నారు.అయితే పవన్ పోటీచేసే నియోజకవర్గాలకు సంబంధించి రెండు ఆప్షన్లు ఉన్నట్టు తెలుస్తోంది. ఒకటి కాకినాడ రూరల్, రెండు తిరుపతి, ఇక మూడో ఆప్షన్‌గా పిఠాపురంను ఉంచారు. తిరుపతిలో మెగా కుటుంబ అభిమానులతో పాటు కాపు సామాజికవర్గం అధికం. ప్రజారాజ్యం సమయంలో చిరంజీవి తిరుపతితో పాటు సొంత నియోజకవర్గం పాలకొల్లు నుంచి పోటీచేశారు. పాలకొల్లు నుంచి ఓటమి చవిచూసినా.. తిరుపతి నుంచి మాత్రం అత్యధిక మెజార్టీ సాధించారు. అందుకే సదరు సర్వే సంస్థ సైతం తిరుపతికి ఓకే చెప్పినట్టు తెలుస్తోంది. కాకినాడ రూరల్ లో అభిమానుల బలంతో పాటు క్యాస్ట్‌ఫీవర్ తోడైతే మాత్రం వార్ వన్ సైడేనని భావిస్తున్నారు. ఈ రెండింటి తరువాత పిఠాపురం నుంచి పోటీ చేయాలని పవన్‌కు ఆహ్వానాలు అందుతున్నాయి. ఓటర్లో 80 శాతం కాపులు ఉండడమే అందుకు కారణం. ఇక్కడ నుంచి పోటీచేస్తే ఏకపక్షంగా గెలిపించుకుంటామని పార్టీ నేతలు, అభిమానులు, కాపు సామాజికవర్గం ప్రజలు చెబుతున్నారు.

గత ఎన్నికల్లో ఈ మూడు నియోజకవర్గాలో జనసేన గణనీయమైన ఓట్లు సాధించింది. పిఠాపురంలో అయితే 25 వేలకుపైగా ఓట్లు జనసేన అభ్యర్థికి పోలయ్యాయి. వచ్చే ఎన్నికల్లో పిఠాపురం నుంచి కాకినాడ ఎంపీ గీత వైసీపీ అభ్యర్థిగా పోటీచేస్తారని ప్రచారం సాగుతోంది. కాకినాడ ఎంపీ స్థానానికి కొత్త అభ్యర్థిని రంగంలోకి దించడానికి జగన్ ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం. అదే జరిగితే పవన్ కాకినాడ రూరల్ నుంచి కానీ.. పిఠాపురం నుంచి కానీ బరిలో దిగితే కాకినాడ ఎంపీ స్థానాన్ని సైతం కైవసం చేసుకునే చాన్స్ ఉంటుందని జనసైనికులు భావిస్తున్నారు. అయితే సంక్రాంతి తరువాతే పవన్ ఎక్కడినుంచి పోటీచేస్తారో అనౌన్స్ చేసే అవకాశముందని జనసేన వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

నేటి నుంచి భువనేశ్వరి ట్రేడ్‌ఫేర్ ఎగ్జిబిషన్

ప్రప్రథమంగా అండర్ వాటర్ కెనాల్ ఏర్పాటు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: భువనేశ్వరి ట్రేడ్‌ఫేర్ ఎగ్జిబిషన్‌ను ఈనెల 19న సోమవారం ఘనంగా ప్రారంభించనున్నట్లు నిర్వహకులు బి.శ్రీనివాస్ తెలిపారు. స్థానిక డిబిఆర్ రోడ్డులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగపూర్, మలేసియా వంటి దేశాలలో ప్రసిద్ధి చెందిన అండర్ వాటర్ కెనల్ (ఫిష్ ఎక్వేరియం)ను తిరుపతి ప్రజలకు ప్రపథమంగా పరిచయం చేస్తున్నామన్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి 200 మంది కార్మికులు రెండు నెలలు పాటు కష్టపడి అండర్‌వాటర్ కెనాల్‌ను రూపొందించారన్నారు. ఇందులో 500కు పైగా వివిధ రకాల చేపలు ప్రదర్శనకు ఉంచామని, క్రోకోడయల్ పిష్, స్నేక్‌ఫిష్, హెలికాప్టర్ ఫిష్, నక్షత్ర చేపలు వంటి వాటిని ఏర్పాటు చేశామన్నారు. రూ.500లు విలువు చేసే చేపల దగ్గర నుంచి 6లక్షల రూపాయలు విలువ చేసే చేపలు ఈప్రదర్శనలో ఉంచామన్నారు. ఎగ్జిబిషన్‌లో 100 స్టాళ్లు, 23 అమ్యూజ్‌మెంట్లు ఏర్పాటు చేశామని, ఈ ఏడాది కొత్తగా అమ్యూజుమెంట్లలో సునామి రైడ్ అనే సరికొత్త అమ్యూజ్‌మెంట్ అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. వీటితోపాటు బొంబాయి చిట్‌చాట్, రుచికరమైన నాణ్యమైన ఆహార ఉత్పత్తులు అందించే ఫుడ్‌కోర్టులు, మిరుమిట్లు గొలిపే లైట్‌సెట్టింగ్, పిల్లలు, పెద్దలు ఆడుకునేందుకు క్రీడాఅంశాలు. సరికొత్త డిజైన్లతో కూడిన వస్త్ర దుకాణాలు, పిల్లలు, పెద్దలను ఆకట్టుకునే గృహోపకరణాలు. క్రీడాపరికరాలు ఈఎగ్జిబిషన్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. సోమవారం సాయంత్రం 6 గంటలకు ఎగ్జిబిషన్ ప్రారంభానికి తిరుపతి ఎంఎల్ఏ భూమన కరుణాకర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ ప్రదర్శనలో అందరూ పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'ఆవాస యోజన'కు సరుకులు పంపిణీ



ప్రజాశక్తి- తిరుపతి టౌన్: తిరుపతి రైల్వేకాలనీలోని సరస్వతి శిశుమందిరంలో ఆదివారం సిటీ ఆఫ్ టెర్రస్ గార్డెన్ మిద్దె తోటల పెంపకందారుల గ్రూప్ సభ్యుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈసందర్భంగా అర్చకస్వాములు శ్రీవారు, గోదాదేవి అమ్మవార్లకు ఘనంగా పూజలు నిర్వహించారు. సిటిజి గ్రూప్ సభ్యులు దాత చంద్రశేఖర్ సహాయ సహకారాలతో బాలిక ఆవాస కేంద్రంలోని అనాథపిల్లలకు ఒక నెలకు సరిపడా బియ్యం, వంట సరుకులు అందించారు. అనంతరం సిటిజి గ్రూప్‌సభ్యులు పూలమొక్కలు పలురకాల కూరగాయల మొక్కలతోపాటు పలు రకాల మొక్కల విత్తనాలను ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకున్నారు. ఆ తర్వాత అందరూ అక్కడే కలసి భోజనాలు చేసి కార్యక్రమాన్ని ఘనంగా ముగించారు. సేంద్రియ పద్ధతుల్లో మొక్కలు పెంచడం ద్వారా అందరికీ ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. జివిఎల్.మనోహర్, నడింపల్లి కష్ణ, తోటవీర మనోహర్, ప్రసన్న, సుధా, తేజవతి, సుబ్రమణ్యం, రవి, శరత్ పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

- 20 వేల మంది హాజరు - చరిత్రలో నిలిచిపోతుందన్న ఎమ్మెల్యే



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి నియోజకవర్గ ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. సుమారు 20వేల మంది శిబిరంలో పాల్గొని ఉచితంగా పరీక్షలు చేసుకుని, మందులు పొందడం గమనార్హం. గత 20 ఏళ్లుగా జగనన్న జన్మదినం పేరిట ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ వస్తున్నాననీ, కానీ ఈ మెగా వైద్య శిబిరం చరిత్రలో నిలిచిపోతుందని ఎమ్మెల్యే బియ్యపు మసూదన్ రెడ్డి అన్నారు. ఎన్ని విమర్శలొ చ్చినా ప్రజా సేవా కార్యక్రమాలు ఆపేది లేదనీ, ప్రజల క్షేమమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. కరోనా కాలంలో తాను చేసిన సామాజిక సేవలపై కొందరు విమర్శలు చేశారనీ, సాయం పొందిన వారే విమర్శలకు సరైన సమాధానం చెప్పారని గుర్తు చేశారు. వైద్య శిబిరంలో పాల్గొన్నవారికి మధ్యాహ్న భోజనం సరఫరా చేశారు. గ్లోబల్ హెల్త్ సిటీ (చెన్నై), నారాయణాద్రి హాస్పిటల్స్, సంకల్ప హాస్పిటల్, బాలాజీ హాస్పిటల్, వెంకటరమణ హాస్పిటల్స్ సిబ్బంది వైద్య సేవలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఎస్సీవీ దిలీప్, ఒడురు గిరిధర్ రెడ్డి, గుమ్మడి బాలకృష్ణయ్య, వయ్యాల కృష్ణారెడ్డి, పగడాల రాజు, పీజేచంద్రయ్య శెట్టి, మునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




పిల్లలు నిత్య విద్యార్థులుగా ఉంటే

లక్ష్య సాధన సులభం

- పిల్లల మనోవికాసానికి బాలోత్సవం దోహదపడుతుంది : వక్తలు
- ఘనంగా ముగిసిన తిరుపతి బాలోత్సవం - పిల్లల పండుగ



బాలోత్సవం కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):

నేటి తరం విద్యార్థులు సామాజిక బాధ్యతను, స్పృహను అలవర్చుకోవడంలో ఏర్పడిన అవాంతరాలను తిరుపతి బాలోత్సవం పిల్లల పండుగ దూరం చేసి విద్యార్థులకు కనుమరుగవుతున్న కలలను, మనోవికాసాన్ని కలిగించిందని బాలోత్సవం ముగింపు కార్యక్రమంలో కస్తూర్బా ఛైర్మన్ పిసి రాయల్, పారిశ్రామికవేత్త కేవీ చౌదరి, నగరపాలక సంస్థ 1 డివిజన్ కార్పొరేటర్ ఆదం రాధాకృష్ణారెడ్డిలు తమ అభిప్రాయాలను తెలియజేశారు. తిరుపతి ఎస్వీ జేఎన్ఎమ్ పాఠశాల వేదికగా రెండు రోజులపాటు తిరుపతి బాలోత్సవం- పిల్లల పండుగ పేరుతో నిర్వహించిన కార్యక్రమం విద్యార్థుల తల్లిదండ్రుల్లోగాని, విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని రేకెత్తించింది. పిల్లల్లో పోటీ తత్వాన్ని పెంపొందించడానికి 23 అంశాలపై 41 విభాగాల్లో పోటీలను నిర్వహించారు. ఎంతో ఉత్సాహంగా సాగిన తిరుపతి బాలోత్సవంలో దాదాపు 99 పాఠశాలల నుండి వందల మంది విద్యార్థులు తమలో ఉన్న నైపుణ్యాన్ని, క్రీడలు, జానపద కళలు, కథలు, చిత్రలేఖనం, బొమ్మల తయారీ ఇలా చాలా అంశాలలో ఆసక్తిగా పాల్గొని తమలో ఉన్న సృజనాత్మకతను వెలికితీసి తోటి విద్యార్థులతో పోటీపడ్డారు. ఎంతో కార్యచరణతో నిర్వహించిన తిరుపతి బాలోత్సవంలో నైపుణ్యతను, సృజనాత్మకతతో పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు న్యాయ నిర్ణేతలు మార్కులు దిద్దారు. పిల్లలను ప్రోత్సహిస్తూ చేసిన కృషికి బాలోత్సవం కమిటీ ఆధ్వర్యంలో గౌరవ సన్మానం చేసి జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో మోహన్ రాజ్, ఎస్వీ జేఎన్ఎం ప్రధానోపాధ్యాయులు గుణశేఖర్, బాలోత్సవ కమిటీ నిర్వహకులు మల్లారపు నాగార్జున ,సభ్యులు, కే ముత్యాల రెడ్డి, యూటిఎఫ్ నాయకులు బండి మధుసూదన్ రెడ్డి, అవనిగడ్డ పద్మజ, మోహన్‌మూర్తి, ఆమూరి సుబ్రహ్మణ్యం, పేరూరు బాలసుబ్రమణ్యం, బి.యన్.రెడ్డి సాకం నాగరాజు, యువశ్రీ మురళి తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలే సంపూర్ణ విద్య కాదు



బాల్య దశ నుండే మనోవికాసాన్ని పొందుతూ ఎదగాలి. నేడు పిల్లల శక్తి మంచి ప్రయోజనాల దిశగా ఉపయోగించడం లేదు. పుస్తకాలతో సంపూర్ణ విద్యను ఏ విద్యార్థి గ్రహించలేడని సమాజం పట్ల అవగాహన పెరిగి ఉన్నత విలువలు కలిగి ఉండాలంటే బాలోత్సవం లాంటి కార్యక్రమాలు నిర్వహించాలి. **- డాక్టర్ ఐఎస్. స్రవంతి, సైకాలజిస్ట్, కల్చరల్ ఆర్గనైజర్, తిరుపతి బాలోత్సవం**

పిల్లల్లోని సృజనాత్మకతను వెలికి తీయాలి



సమాజాభివృద్ధికి భావితరాల పౌరులు ఎంతో అవసరమని అటువంటి పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీ యడా నికి తిరుపతి బాలోత్సవం ఎంతగానో దోహద పడింది. ఇటువంటి కార్యక్రమాల ద్వారా పిల్లల్లో కలివి డితనాన్ని పెంపొందించడానికి లోకజ్ఞానం కలగడానికి అవకాశం ఉంది. **- టెంకాయల దామోదరం, తిరుపతి బాలోత్సవం గౌరవ అధ్యక్షులు**

బాలల మనోవికాసానికి బాలోత్సవం



బాలోత్సవం ద్వారా బాలల మనోవికాసానికి దోహదం చేసే గ్రామీణ కలలను వెలుగులోకి తీసుకువచ్చాము. ముఖ్యంగా ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థుల నైపుణ్యాలను బాలోత్సవం ద్వారా మరింతగా పెంపొందించగలిగాం.
- ముత్యాల రెడ్డి, యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి

పిల్లల్లో మనోస్థైర్యాన్ని కలిగించాం




బాలోత్సవం కార్యక్రమం ద్వారా పిల్లలకు మనోస్థైర్యాన్ని కలిగించాము. నేడు సమాజం లో చిన్న వయసులోనే నేర ప్రవృత్తి వైపు మల్లుతున్నారని, ఆత్మహత్యలు కూడా ఆం దోళన కలిగించే అంశాలు. విద్యార్థుల్లో పూర్తి స్థాయిలో మనోవికాసాన్ని తేవడంతో వారి భవితకు బంగారు బాటలు వేసాం. **- ఎస్.సుంకర రెడ్డప్ప, బాలోత్సవం ముఖ్య కార్యదర్శి**

విద్యార్థుల్లో తీవ్రమైన ఒత్తిడి ఉంది



నేడు విద్యార్థుల్లో తీవ్రమైన ఒత్తిడి నడుస్తోంది. పరస్పర సహకారం లేనిదే సమాజాభివృద్ధి చేయడం సాధ్యం కాదు. పిల్లల్లోని సృజనాత్మకతను గుర్తించి వారి మనోవికాసానికి కావలసిన అంశాలను బాలోత్సవం కార్యక్రమం ద్వారా తెలపగలిగాము. విద్యార్థుల్లోని ఒత్తిడిని అధిగమించడానికి బాలోత్సవం ఎంతగానో దోహదపడింది. **- మల్లారపు నాగార్జున, బాలోత్సవం ఉపాధ్యక్షులు**

మన సంస్కృతి సాంప్రదాయాలను తెలపాలి



నేడున్న విద్యావ్యవస్థలో విద్యార్థులు మన సంస్కృతికి సంబంధించిన సాంప్రదా యాలను తెలుసు కోవడంలో వెనుకంజలో ఉన్నారు. బాలల మనోవికాసానికి పూర్వపు విద్య పద్ధతులు మన ప్రాచీన కలలు ఎంతగానో దోహదపడతాయి. బాలోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ప్రతి ఏడు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలి.
- మోహనమూర్తి, బాలోత్సవం వ్యాసరచన పోటీల కోఆర్డినేటర్, హెచ్ఓడి డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ ఎస్వీ ఆర్ట్స్ కళాశాల.

పిల్లలు సెల్ గోలల్లోంచి విడుదలయ్యారు....



నేటితరం విద్యార్థులు పూర్తిస్థాయిలో స్మార్ట్ సెల్ఫోన్లకు అలవాటు పడిపోయారు. బాలోత్సవం ద్వారా పిల్లలు సెల్ గోలల్లోంచి విడుదలైనట్టుగా అనిపించింది. అంతర్జాల వీక్షణంలో చూసిన గ్రామీణ క్రీడలను ప్రత్యక్షంగా చూసి పోటీలలో పాల్గొన్నారు. బాలోత్సవం బాలలకు మంచి అవకాశం కల్పించింది.
- నెమిలేటి కిట్టన్న, బాలోత్సవం కమిటీ సభ్యులు

కళ్యాణకట్ట తరహాలో శ్రీనివాస ధోబి ఘాట్‌ను ఏర్పాటుచేసి..

పర్మనెంట్ ఉద్యోగాలివ్వాలి


రజక జిల్లా సదస్సులో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య



- రజక సదస్సులో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య

ప్రజాశక్తి- తిరుపతి : తిరుమలలోని కళ్యాణకట్ట తరహాలో శ్రీనివాస ధోబీఘాట్‌ను టీటీడీనే ఏర్పాటుచేసి రజకులకు పర్మనెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రజక వత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి మన్నూరు భాస్కరయ్య డిమాండ్ చేశారు. తిరుపతిలోని వేమన విజ్ఞాన కేంద్రం (ఎంబి.భవన్)లో ఆదివారం ఉదయం 11గంటలకు ఏపీ రజక వత్తిదారుల సంఘం తిరుపతి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రజక సదస్సును నిర్వహించారు. ఈసదస్సుకు నిమ్మనపల్లి మునిరత్నం అధ్యక్షత వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన మన్నూరు భాస్కరయ్య మాట్లాడుతూ... టీటీడీలో రజకుల పట్ల తీవ్రవివక్ష, నిర్లక్ష్యం చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బట్టలు శుభ్రం చేసే పనిని రజకులకు కాకుండా బడా కాంట్రాక్టర్లకు అప్పగించి చోద్యం చూస్తున్నారని టిటిడి తీరు పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టిటిడి పాలకమండలిలో పలు దఫాలు రజకులకు అనుకూలంగా తీర్మానాలు చేసినా, నేటికీ అమలకు నోచుకోలేదని ఆవేదన చెందారు. ఇప్పటికైనా టిటిడినే శ్రీనివాస మోడ్రన్ ధోబీఘాట్‌ను ఏర్పాటు చేసి పర్మనెంట్ ప్రాతిపదికన రజకులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రజక వత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోరాడాల్సి వస్తుందని హెచ్చరించారు. అలాగే ఎలాంటి ఆంక్షలు లేకుండా జగనన్న చేదోడు పథకాన్ని రజకులు అందరికీ వర్తింపచేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో రజకులపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు గ్రామ బహిష్కరణలను అరికట్టాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ తరహాలో రజకులకు సామాజిక రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జీవో నెంబర్ 343 ప్రకారం వత్తి చెరువులపై రజకులకే హక్కులు కల్పించి, వత్తి నిర్వహణకు తోడ్పడాలని ప్రభుత్వాన్ని కోరారు. కల్లుగీత, చేనేత, మత్స్యకారుల తరహాలో 50 సంవత్సరాలు నిండిన రజకులకు నెలకు రూ.3000లు చొప్పున పెన్షన్ ఇవ్వాలని, రజక వత్తిదారులు ఇస్త్రీ పనిచేసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వ మాదిరి 250యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును ఇవ్వాలని కోరారు. అపార్ట్మెంట్ వాచ్మెన్ కమ్ ఇస్త్రీదారులకు కనీసవేతన చట్టం అమలు చేయాలని, జిల్లాలో ఇల్లులేని ప్రతికుటుంబానికి స్థలం మంజూరు చేసి, పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం గొర్రెల మేకల పెంపకం దారుల సంక్షేమ మండలి మాజీ చైర్మన్ దాసరి జనార్ధన్ మాట్లాడుతూ రజక వత్తిదారులను ఆదుకునేందుకు ప్రభుత్వం అవసరమైన సంక్షేమ చర్యలు చేపట్టాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దోబీ ఘాట్లు వాటి నిర్మాణానికి నిధులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సదస్సులో రజక కార్పొరేషన్‌కు వెయ్యికోట్ల వార్షిక బడ్జెట్ను కేటాయించాలని, అపార్ట్మెంట్ వాచ్మెన్ ఇస్త్రీదారులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని, స్విమ్స్, రుయా, బర్డ్ ఆస్పత్రిలో దోబీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరుతూ... పలు తీర్మానాలను ఏకగ్రీవంగా సదస్సు ఆమోదించింది. ఈ సదస్సులో రజక వత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జోరేపల్లి దిలీప్ కుమార్, సీనియర్ నేతలు గండికోట ఈశ్వరయ్య, మారేడు పల్లె రాధాకష్ణ, కవిలి నాగరాజు, తాలూరు పద్మనాభం, జయంతి , వెంకటరమణ, అమ్ములు, శివకుమార్, సునీల్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక..



తిరుపతి జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. గౌరవ సలహాదారులుగా గండికోట ఈశ్వరయ్య, జిల్లా అధ్యక్షునిగా నిమ్మపల్లి మునిరత్నం, ప్రధాన కార్యదర్శిగా జోరేపల్లి దిలీప్ కుమార్ కోశాధికారిగా మారేడు పల్లె రాధాకష్ణ, ఉపాధ్యక్షులుగా తాళ్లూరు పద్మనాభం, కగిలి నాగరాజు, రమణయ్య, కలత్తూర్ రమణయ్య, జయంతి, సహాయ కార్యదర్శిగా గండికోట నాగరాజు, కామేపల్లి శివకుమార్, సి.వెంకటరమణ జిల్లా కమిటీ సభ్యులుగా అమ్ములు, గురవయ్య, సునీల్ కుమార్, గండికోట గోపి వెంకటముని, బాలాజీ, పుట్టయ్య శంకరయ్య , సుధాకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

శ్రీస్కాన్స్ డయాగ్నోస్టిక్స్ ప్రారంభం



ప్రజాశక్తి- తిరుపతి సిటీ: తిరుపతిలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీస్కాన్స్ డయాగ్నోస్టిక్స్‌ను జిల్లా వైద్య, విద్యాశాకాధికారి డాక్టర్ యు.శ్రీహరి, తిరుపతి కార్పొరేషన్ హెల్త్‌ఆఫీసర్ డాక్టరు హరికృష్ణ, ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టరు ఆరుగ్మం ప్రారం భించారు. స్థానిక రెడ్డి అండ్ రెడ్డి కాలనీలో జరిగిన కార్యక్రమానికి హాజరైన వారికి నిర్వహకులు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి ప్రజలకు అత్యాధునికమైన వైద్యపరికారలతో సిటిస్కాన్, అల్ట్రాసౌండ్, డాప్లర్, అన్నిరకాల వైద్యపరీక్షలు నిర్వహించేందుకు ల్యాబ్, డిజిటల్ ఎక్స్‌రే, ఈసిజి, ఎకో, హాల్టర్, ఎండోస్కోపి, పిఎఫ్‌టి వంటి వైద్యపరీక్షలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయన్నారు. ఎంతో అనుభవజ్ఞులైన రేడియాలజీ బృందంచే ఖచ్చితమైన రిపోర్టులు లభిస్తాయన్నారు. దీన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రముక రేడియాలజీస్టు డాక్టరు శ్రీధర్‌బాబు, డాక్టరు సత్తీష్‌కుమార్, డాక్టరు జీవన్‌బాబు, డాక్టరు అంజన్‌కుమార్, డాక్టరు కిరణ్, డాక్టరు భరత్, డాక్టరు హరిబాబు, చైతన్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

శాకాహారమే గుండెకు బలం..

డాక్టర్ శ్రీనివాసులురెడ్డి ఆరోగ్య అవగాహన సదస్సు విజయవంతం



ప్రజాశక్తి- తిరుపతి టౌన్: ఆదివారం శ్రీ రామచంద్ర పుష్కరిణి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హేలియోస్ హాస్పిటల్స్ డాక్టర్ శ్రీనివాసులురెడ్డి, గుండె వ్యాధి నిపుణులచే ఆరోగ్య అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ప్రతివ్యక్తి గుండె భద్రతకోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, జంక్ ఫుడ్స్‌కు దూరంగా ఉండాలని, ఉప్పువాడకం తగ్గించి వాడలని సూచించారు. తేలికపాటి వ్యాయామం చేస్తూ నడకను వారానికి కనీసం 5 రోజులైనా చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బలరాంకష్ణ, వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 302 గవర్నర్ ఆర్కాట్ కష్ణప్రసాద్, పుష్కరిణి ప్రతినిధులు మల్లయ్య, సదాశివ రెడ్డి, కోశాధికారి శ్రీరాములు, సమన్వయ కర్త మనోహర్, రామమూర్తి, భానుప్రకాష్, రఘు, లక్ష్మీపతి, రామారావు, హేమచంద్ర, శాంతావాణి, హాస్పిటల్ సిబ్బంది రమణరెడ్డి పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

ప్రజాశక్తి- తిరుమల: తిరుమల శ్రీవారిని తెలుగు దేశం నేత కేశినేని నాని దర్శించుకున్నారు. ఆదివారం వీఐపీ ప్రారంభ విరామదర్శన సమయంలో ఆయన కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శనఏర్పాట్లు చేశారు. అనంతరం రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేసి శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

శ్రీవారి సేవలో కన్నడ నటుడు శివరాజ్ కుమార్



తిరుమల శ్రీవారిని కన్నడనటుడు శివరాజ్ కుమార్ దర్శించుకున్నారు. ఆదివారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో ఆయన వేదచిత్ర యూనిట్‌తో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. అనంతరం ఆలయం వెలుపల ఆయన మీడియాతో మాట్లాడుతూ తాను నటించిన వేద సినిమా 23న మూడుభాషల్లో విడుదల అవుతుందన్నారు. వేద సినిమా మహిళలకు బాగా నచ్చుతుందనీ, మూడు వేర్వేరుకాలాల్లో ఈ సినిమా కథ నడుస్తుందని ఆయన తెలిపారు.

కరెంట్ స్తంభాన్ని మార్చండి

ప్రజాశక్తి-తొట్టంబేడు: మండలంలోని బంగారమ్మకాలనీ 12వ వీధిలో ప్రమాదకరంగా ఉన్న కరెంటు స్తంభాన్ని మరో చోటుకు మార్చాలని స్థానికులు కోరుతున్నారు. జెడ్ ఆకారంలో ఉన్న వీధి మలుపులో కరెంటు స్తంభాన్ని ఏర్పాటు చేయడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. మలుపు వద్ద స్తంభాన్ని గుర్తించేలోపు ప్రమాదాలు జరుగుతున్నాయని, రాత్రిళ్లు సమస్య మరింత తీవ్రంగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక గృహానికి సంబంధించిన సర్వీస్ మాత్రమే ఈ పోల్ వినియోగిస్తున్నారని, ఫలితంగా 50 గృహాల వారికి నిత్యం రవాణా సమయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని చెప్పారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి కరెంటు స్తంభాన్ని మరో చోటుకు మార్చాలని కోరుతున్నారు.

రామకృష్ణాపురంలో సిమెంటు రోడ్ల నిర్మాణం



ప్రజాశక్తి-పుత్తూరుటౌన్: రూరల్ మండలంలోని రామకృష్ణాపురం పంచాయతీలోని కొంకిపుర్ల గ్రామంలో సర్పంచ్ విరిత, వైసిపీ నాయకుడు దేవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. సుమారు రూ.4 లక్షల మండల నిధులతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా సహకారంతో పంచాయతీలోని గొల్లపల్లి దళిత వాడ, కొంకిపుర్ల ప్రాంతాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణంతోపాటు మురుగునీటి కాలువ పనులు చేపడుతున్నారు. పనులను పంచాయతీ కార్యదర్శి ముని నరేష్ కుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అనుదీప్ తదితరులు పనులను పర్యవేక్షించారు.

'రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలు'



ప్రజాశక్తి - పుత్తూరుటౌన్ : వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని, శాంతిభద్రతలు క్షీణించాయని నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గాలి భాను ప్రకాష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రశాంతంగా ఉన్న పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతిపై స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు శాంతియుతంగా ఇదేం ఖర్మ కార్యక్రమం చేపడుతుండగా ఉద్దేశపూర్వకంగా వైసీపీ శ్రేణులు టిడిపి కార్యకర్తలపై దాడులు చేసి, విధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజంపై కేంద్రం జోక్యం చేసుకోవాలన్నారు.

పదోతరగతి విద్యార్థులకు శిక్షణ తరగతులు




ప్రజాశక్తి - వినికండ్రిగ: శ్రీకాళహస్తి డివిజన్ సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలోని వసతి గృహంలోని పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రేరణ, శిక్షణ తరగతులు డివిజన్ పరిధిలో జరుగుతాయని తిరుపతి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి ఆనందరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ శిక్షణ తరగతులు డివిజన్ పరిధిలోని ఆరు వసతిగృహాలలోని 102 విద్యార్థులు ఈ శిక్షణ జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ శిక్షణ తరగతులు సాంఘిక సంక్షేమ శాఖ అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి ఆనందరావు ఆధ్వర్యంలో జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెనక బడిన తరగతుల సంక్షేమ వెల్ఫేర్ ఆఫీసర్ చంద్రశేఖరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి సంక్షేమ వసతి గృహ అధికారులు బోధనా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ



ప్రజాశక్తి-గూడూరు రూరల్: గూడూరు రెండవ పట్టణ పరిధిలో ఉన్న అడవయ్య కాలనీలోని గాడ్‌గ్రేస్ సొసైటీవారు నడుపుతున్న అనాధ శరణాలయంలోని నిర్భాగ్యులైన వయోవృద్ధులకు, పిల్లలకు ఆదివారం విజయవాడ రైల్వే డివిజన్ డీఆర్‌యూసీసీ మెంబర్, మయూరిబేకరి, వనజా క్రిష్ణాకళ్యాణ మండపం అధినేత శ్రీకృష్ణసేవాసమితి అద్యక్షులు రొటేరియన్ డాక్టర్ బి.శ్యామసుందరరావు తల్లి బండి వనమ్మ జ్ఞాపకార్థం ప్రతినెలా క్రమం తప్పక చేస్తున్న కార్యక్రమాలలో భాగంగా రుచికరమైన పౌష్టికాహారంతో పాటు గుడ్లు, స్వీట్లను స్థానిక బ్యూరో ఆఫ్ సోషల్ సర్వీస్ స్వచ్ఛంధ సేవాసంస్థ ఆధ్వర్యంలో అందజేసారు. ఈ కార్యక్రమంలో దాత మయూరి శ్యామ్ యాదవ్, ఆశ్రమనిర్వాహకులు, బాస్ స్వచ్ఛంధ సేవాసంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం



ప్రజాశక్తి- పుత్తూరుటౌన్: వడమాలపేట మండల పరిధిలోని ఎస్.బి.ఆర్‌పురం గ్రామ పంచాయతీలో ఆదివారం శ్రీవెంకటేశ్వర కంటి అరవింద ఆసుపత్రి (తిరుపతి) , అరవింద కంటి ఆసుపత్రి మధురై వారి శాఖ జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త సహకారంతో ఆర్.ఎస్ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు గ్రామ సర్పంచ్ మణి రాజు సమక్షంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడిందని డాక్టర్ పీయూష దుర్గ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఓఎల్ డాక్టర్లు అనుజ, శేషం, ఉప సర్పంచ్ రవి, రేణిగుంట ఐఐటీ ప్రొఫెసర్ రఘు, సత్యనారాయణ రాజు,యాయతి శంకర్, నితిన్ హాస్పిటల్స్ సిబ్బంది ఏఎన్ఎం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జేబీ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయంలో తిరుపతి టిడిపి యూత్ ఐకాన్ లీడర్ జేబీ శ్రీనివాస్ విద్యార్థి అభిమానులు యూనివర్సిటీ ఎదుట ఆయన జన్మదిన వేడుకలను నిర్వహిస్తూ కేక్ కట్ చేసి పాలాభిషేకం చేస్తూ ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు మాట్లాడుతూ ఇలాంటి మంచి వ్యక్తిత్వం గల వ్యక్తి మన భవిష్యత్ తరాలకు నాయకుడిగా వస్తే ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు శ్రీరామ్, బిసన్న, బషీర్, వీరారెడ్డి, రామాంజిని, గణేష్ ,ఓంకార్, రఘు, రాజేష్, చక్రి, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

'కేసీఆర్ దేశ రాజకీయాలను శాసిస్తారు'

ప్రజాశక్తి -తిరుమల: తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, ఇతర రాష్ట్రాల ప్రజలు కూడా తెలంగాణ తరహా సంక్షేమ పథకాలు కోరుకుంటున్నారని తెలంగాణ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో ఆయన స్వామివారి సేవలో పాల్గొన్నారు. అనంతరం ఆలయం వెలుపల ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజల కోరిక మేరకు కేసీఆర్ తెరాసను భారతి రాష్ట్ర సమితిగా మార్చారన్నారు. కేసీఆర్ దేశ రాజకీయాలను శాసించి ఢిల్లీ కోటపై గులాబి జెండా ఎగిరేలా దీవించాలని శ్రీవారిని ప్రార్థించానన్నారు.

పేదల నడ్డివిరుస్తున్న వడ్డీ

- రూ.100కు పది నుంచి 20
- చిరువ్యాపారులు, కార్మికులే బాధితులు
- ఏటీఎం కార్డులు, పాస్‌బుక్కులు స్వాధీనం
- తిరుపతిలోనే నెలకు రూ.50 కోట్ల రొటేషన్



ప్రజాశక్తి- తిరుపతి : వడ్డీ... చక్ర వడ్డీ... బారు వడ్డీ... వడ్డీ మీద వడ్డీ! పేరు ఏదైతేనేం! నడ్డి విరిచేస్తుంది. అవసరం కోసం తీసుకున్న అప్పు... ఆస్తులను హారతి కర్పూరం చేస్తుంది! అప్పుడప్పుడు ప్రాణాలూ తీస్తుంది! కూలీలు, తోపుడు బండ్ల వ్యాపారులు, కార్మికులు, ఆటో డ్రైవర్లు, రిక్షావాలాలు, చిన్నస్థాయి ఉద్యోగులే బాధితులు! ఇలా ప్రాణాలు తోడేసే వడ్డీలు మన జిల్లాలో ప్రత్యేకించి తిరుపతి నగరంలో జలగల్లా రక్తాన్ని పీల్చేస్తోంది. రూ. 100 కు పది, 20 రూపాయల నుంచి 30 వరకు వడ్డీలాగే 'స్కీమ్'లు ఎన్నో ఉన్నాయి. వీటికి మీటర్ వడ్డీ, తండల్ వడ్డీ, ప్లాట్ వడ్డీ అంటూ ప్రాంతాన్ని బట్టి పేర్లు మారుతుంటాయి. పేర్లు, పద్ధతులు వేరైనా...పేదల వడ్డీ నడ్డి విరుస్తున్నారు. ఇలా తిరుపతి నగరంలోనే నెలకు రూ.50 కోట్లకు రొటేషన్ అవుతున్నట్లు ఆదాయపన్ను, విజిలెన్స్ అధికారులు భావిస్తుండటం గమనార్హం.

తిరుపతి నగరంతో పాటు జిల్లావ్యాప్తంగా అమలులో ఉన్న పద్ధతి... 'తండల్ వడ్డీ'. ఇది సింపుల్ లెక్క! రూ.900 ఇస్తారు. రోజుకు వంద చొప్పున పది రోజుల్లో వెయ్యి లాగేస్తారు! ఈలెక్కన వందకు నెలకు రూ.30 వరకు గిట్టుబాటు అవుతుంది. చిన్న చిన్న వ్యాపారులే వీరి టార్గెట్. వెయ్యి నుంచి గరిష్ఠంగా ఐదువేల వరకు మాత్రమే అప్పు ఇస్తారు. నగదుతోపాటు... వస్తువులను కూడా ఇదే పద్ధతిలో ఇస్తుంటారు. ఇలా ఈ వ్యాపారంలో సంపాదించిన మొత్తాన్ని రియల్‌ఎస్టేట్, భవనాల కొనుగోలు, వ్యాపార సముదాయాల్ని కొనుగోలు చేస్తున్నారు. మంగళం ప్రాంతానికి చెందిన కుమార్, మద్దిమానుల సమీపంలోని శిల్ప ఘటనలే కాదు గతంలో తిరుపతి పల్లెవీధిలోని రమేష్ విషయాల్లో వెలుగులోకి వచ్చిందిదే. తిరుపతి శివారు ప్రాంతాల్లోనే దాదాపుగా 500 పైచిలుకు వడ్డీ వ్యాపారులు ఉన్నట్లు సమాచారం. వీరిలో స్మగ్లర్లు, రియల్టర్లు, రాజకీయనేతలు, ప్రభుత్వ, టిటిడి అధికారులూ ఉన్నట్లు తెలుస్తోంది.

తాకట్టు.. రిజిస్ట్రేషన్లు !

లక్షల్లో వడ్డీ తీసుకుంటే... దానికి సెక్యూరిటీగా ఆస్తులను తాకట్టు పెట్టుకోవడం సహజం. ఈ ఒప్పందాన్ని రిజిస్టర్ కూడా చేసుకుంటారు. కానీ... తిరుపతి నగరంలో ఆస్తులను రిజిస్టర్ చేయించుకునే వ్యాపారులూ ఉన్నారు. సమయానికి సొమ్ములు ఇవ్వకుంటే... ఇక ఆస్తి నాదే అని తేల్చేస్తారు. రూ.5 లక్షలకు పైబడి రుణం తీసుకుంటే అంతకు రెండు మూడు రెట్ల విలువున్న పొలం లేదా ఇల్లు తనఖా పెట్టాలి. అంతేకాదు... వడ్డీకి ప్రామిసరీ నోటు రాసివ్వడంతోపాటు, తనఖా పెట్టిన ఆస్తిపై వడ్డీ వ్యాపారికి జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ (జీపీఏ) ఇవ్వాలి. అసలు, వడ్డీ కోసం మూడు నాలుగేళ్లు వేచి చూస్తారు. అప్పటిదాకా డబ్బు కట్టకుంటే... ఆస్తి సొంతం చేసుకుంటారు. అప్పటికి ఆ ఆస్తి విలువ కూడా మూడు నాలుగు రెట్లు పెరిగి ఉంటుంది. అంటే... వడ్డీ వ్యాపారికి అన్ని రకాలుగా లాభం! ఈ తరహా తిరుపతిలోని ఆటోనగర్, జీవకోన, మార్కెట్, మంగళం, తిరుచానూరు ప్రాంతాల్లో విస్తృతంగా ఉంది.

అవసరాన్ని బట్టి మారే వడ్డీ

శుభకార్యాలు, వైద్యం, వ్యాపారానికి పెట్టుబడి... ఇలా అవసరాన్ని బట్టి వడ్డీ రేటు కూడా మారుతుంది. కొందరు... పేకాటకు, మద్యానికి బానిసలై అప్పులు చేస్తుంటారు. ఇలాంటి వాళ్లకు ఇచ్చే వడ్డీ ఆకాశాన్ని తాకుతుంది.


ఆరు దాటితే మోతే...

సాయంత్రం ఆరుదాటితే చాలు 'ఆఫీస్ టైమ్' వడ్డీ వ్యాపారం ప్రారంభమవుతుంది. అంటే... ఉదయం పది గంటలకు రూ.10వేలు ఇస్తే... సాయంత్రం 6లోపు 10,150 కట్టాలి. పొరబాటున ఆరుగానీ దాటిందో... మరుసటి రోజు వడ్డీ కూడా కలిపి 300 కట్టాల్సిందే. ఐదారు రోజులకు మించి డబ్బు చెల్లించలేని పరిస్థితే వస్తే... నడిబజారుపై నిలబెట్టి అవమానిస్తారు. దీంతో... మరో వడ్డీ వ్యాపారి వద్ద ఏ పది రూపాయల వడ్డీకో అప్పు తెచ్చి, ఈ అప్పు కట్టేస్తారు. ఇలా... అప్పుల ఊబిలో కూరుకుపోతున్నవారు ఎందరో! నడ్డి విరిచే మరో వడ్డీ... 'ప్లాట్ వడ్డీ'. వడ్డీతో కలిసి పది వాయిదాల్లో అసలు చెల్లించడమే దీని పద్ధతి. ఉదాహరణకు... 10వేలు తీసుకుంటే... పదినెలలపాటు 1500 చొప్పున చెల్లించాలి. ప్రతి నెలా అసలులో పదోవంతు జమ చేస్తున్నా... చివరి నెలదాకా రూ.500 వడ్డీ రూపంలో కట్టాల్సిందే. ఇది సిసలైన దోపిడీ!

ఆగని కాల్‌మనీ ఆగడాలు

ఒక్క ఫోన్ చేసి అడిగినంతనే రుణం ఇస్తారు.. ఇచ్చేటప్పుడు ఎన్నో తీయని మాటలు చెబుతారు.. ఆ తర్వాత చుక్కలు చూపిస్తారు.. వడ్డీల పేరుతో పీల్చి పిప్పి చేస్తారు. మహిళల్నీ వేధిస్తారు. అదే కాల్‌మనీ. రెండేళ్ల కిందట విజయవాడ నగరాన్ని అతలాకుతలం చేసిన ఈ వ్యవహారం.. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం స ష్టించింది. అధికవడ్డీలతో తీవ్ర వేధింపులకు గురిచేస్తున్న ఘటనలు ఇటీవల వెలుగుచూడటం గమనార్హం. జిల్లాలోనూ వెలుగు చూస్తుండటం గమనార్హం. ఇటీవల తిరుపతి రూరల్‌కు చెందిన ఓ డాక్టర్ కుటుంబం చిన్నగొట్టిగల్లు మండలానికి సంబంధించిన దళితులకు వడ్డీకి కొంత సొమ్మును ఇచ్చి దాదాపు 15 ఎకరాల భూమిని తాకట్టుపెట్టుకుంది. తీరా ఆ భూమి తమదేనంటూ ఆక్రమించి కంచె వేసి పాగా వేసింది. దీనిపై బాధితులు జిల్లా కలెక్టర్ వద్దకు వచ్చి మొరపెట్టుకోవాల్సి వచ్చింది. తీరా వీటిపై విచారిస్తే ఇదంతా కాల్‌మనీ ఉదంతమేనని తెలుస్తోంది. వడ్డీ, చక్రవడ్డీ, బారువడ్డీలన్నీ కలిపి ఇస్తే తిరిగి వారి భూమిని ఇస్తామంటూ మెలికపెడుతుండటం గమనార్హం. గతంలో తిరుపతి పద్మావతి పురానికి చెందిన ఓ వ్యక్తి, పుత్తూరుకు చెందిన మరో మహిళ నాగరత్నమ్మలు మీడియా ముందుకు వచ్చారు. మాయమాటలతో తక్కువ వడ్డీ పేరు చెప్పి డబ్బులివ్వడం, ఆ తర్వాత అంతకు నాలుగింతలు వడ్డీ పేరుతో రామ్మూర్తిరెడ్డి అనే వ్యక్తి తమ నుంచి వసూలు చేస్తున్నారంటూ వాపోయారు. తమలాగే మరో 10 మంది ఆయన ఉచ్చులో చిక్కుకున్నారంటూ ఆవేదన చెందుతూ బాధితుల పేర్లను బయటపెట్టారు. తమలాంటి బాధితులు తిరుపతి, సత్యవేడు, పుత్తూరు, శ్రీకాళహస్తి, తిరుత్తణి కోర్టుల చుట్టూ తిరుగుతున్నామంటూ పలు ఆధారాలతో చెబుతున్నా అధికారులు మాత్రం అప్పుడప్పుడు హడావుడి చేయడం తప్ప కఠిన చర్యలు తీసుకోకపోవడం శోచనీయం.

తుపాన్ బాధితులను ఆదుకుంటాం : ఎమ్మెల్యే ఆదిమూలం


బాధితులకు నిత్యవసర సరుకులు అందజేస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పిచ్చాటూరు: తుపాన్ బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చెప్పారు. మాండూస్ తుపాన్ ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నా మండలంలోని వేలూరు పంచాయతీ వెంగళ్లత్తూరు ఎస్టీ కాలనీ 175 మంది బాధితులకు బియ్యం, పప్పు నూనె ప్యాకెటు ఎమ్మెల్యే చేతులు మీదగా ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతవారం కురిసిన వర్షానికి నియోజకవర్గంలోని వరద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉచిత బియ్యం, ముడి సరుకులు పంపిణీ చేసినట్లు తెలిపారు. మాండూస్ తుపాన్ ప్రభావంతో నియోజకవర్గంలో ఇల్లు పడిపోవడం, ఆస్తి నష్టాలు జరిగి ఉంటే సంబంధిత అధికారులు దృష్టి తీసుకొచ్చి ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయం పొందాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వేలూరు సర్పంచ్ సెల్వి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మధుసూదన్ ఎంపిడివో శ్రీనివాసులు వైకాపా మండల కన్వీనర్ కెటి హరిచంద్ర రెడ్డి బిరేంద్ర వర్మ భాస్కర్ నాయుడు సర్పంచ్ సెల్వి కె.జి రోస్ రెడ్డి ఎంపిటి రమేష్ రాజు మెహన్ వీఆర్వో దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలు



ప్రజాశక్తి-రేణిగుంట : బాలికల ప్లస్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 66వ రాష్ట్ర స్థాయి అండర్ 14, -17 బాల బాలికల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ చిత్తూరు వారి ఆధ్వర్యంలో రెజ్లింగ్ పోటీలు డిసెంబర్ 18 నుండి 20 వరకు జరుగుతున్నాయన్నారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి.శేఖర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెజ్లింగ్ పోటీలను ప్రారంభించడం సంతోషంగా ఉందంటూ, విద్యార్థులు క్రీడలలో పాల్గొంటే ఆరోగ్యంతో పాటు, మానసిక ఆనందంతో పాటు, మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చని తెలిపారు. అలాగే క్రీడా సర్టిఫికెట్ల వలన క్రీడా రిజర్వేషన్స్ పొందవచ్చని అలాంటి అవకాశాన్ని వదులుకోవద్దని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విష్ణువర్ధనంను వారు అభినందించారు. అలాగే తిరుపతి స్కూల్ గేమ్స్ కార్యదర్శి బాబు మాట్లాడుతూ 13 జిల్లాల నుండి దాదాపు 600 మంది క్రీడాకారులు, మేనేజర్లు, కోచ్‌లు పాల్గొంటున్నారని వారందరికీ మూడు రోజుల పాటు వసతి భోజన సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విష్ణువర్ధని మాట్లాడుతూ రాష్ట్ర పాఠశాల క్రీడా సమాఖ్య ఈ పోటీలను బాలికల పాఠశాలకు కేటాయించి నందుకు ధన్యవాదాలు తెలిపారు. చిత్తూరు జిల్లా క్రీడా కార్యదర్శి సురేష్ బాబు మాట్లాడుతూ ఏ విధమైన సమస్యలు లేకుండా ఈ గేమ్స్‌ను నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి భానుమూర్తి రాజు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీఎంఓ సురేష్, గేమ్స్ అబ్జర్వర్ రమేష్, తిరుపతి జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయులు సంఘ కార్యదర్శి సుబ్రమణ్యం రెడ్డి సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు మధన్‌మోహన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డేవిడ్ రీస్ ఆసుపత్రిలో రోగులకు ఆటల పోటీలు



ప్రజాశక్తి-తిరుపతి సిటీ : లవ్ఇన్ యాక్షన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డేవిడ్ రీస్ ఆసుపత్రిలో సిఎల్‌హెచ్‌ఎ రోగులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లా, తమిళనాడులోని తిరువళ్లూరు జిల్లాలోని 3 నుంచి 18 ఏళ్ల వరకు ఉన్న సిఎల్‌హెచ్‌ఎ గల పేషెంట్లు ఈ పోటీలలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐఐటి డైరెక్టర్ డాక్టర్ కే ఎన్ సత్యనారాయణ, గౌరవ అతిథులుగా ఆసుపత్రి అడిషనల్ డైరెక్టర్, వైవిఎస్‌ఎస్ ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ ప్రవీణ్, ప్రత్యేక ఆహ్వానితులుగా కాసారం హరీష్ విచ్చేశారు. ప్రతి పేషెంట్‌కి ఆర్ఆర్బి సెంటర్లో ఉచితంగా మందులు తీసుకోవడానికి, చదువుకు కొంత ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో దాదాపు 150 మంది వారి తల్లిదండ్రులు, ఐఐటి స్టూడెంట్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఐటీ డైరెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ దాదాపు 24 రాష్ట్రాల నుంచి ఐఐటి విద్యార్థిని విద్యార్థులు ఇక్కడికి వచ్చారని, భవిష్యత్ సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. గౌరవ అతిథులు డాక్టర్ వై ప్రవీణ్ మాట్లాడుతూ ఇంటర్ పాస్ అయిన విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్న వివిధ పారామెడికల్ కోర్సులైన డయాలసిస్ టెక్నీషియన్, కార్డియాలజీ టెక్నీషియన్, ల్యాబ్ టెక్నీషియన్, ఇమేజింగ్ టెక్నీషియన్ , ఎక్రే టెక్నీషియన్ , ఓ.టి. టెక్నీషియన్ , డయాలసిస్ టెక్నీషియన్ తదితర కోర్సులలో ఆసక్తి కలవారికి ఉచిత భోజనంతో పాటు వారి నెలసరి ఖర్చులు, బుక్స్ , యూనిఫామ్ వంటి ఖర్చులు తానే భరించి, వారిని ఉద్యోగంలో పెట్టేంత వరకు బాధ్యతని తీసుకుంటానన్నారు. కార్యక్రమంలో ఏఆర్టీ సెంటర్ డాక్టర్ లలిత, లోకల్ డోనర్స్ రమేష్ , సుధాకర్ దుప్పట్లని ఉచితంగా పంచిపెట్టారు. ఎల్ఐ ఏటి సిబ్బంది ఏ .విజయ్ కుమార్, వీ .రామచంద్రయ్య, విన్సెంట్ తదితరులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ డే

ప్రజాశక్తి- రేణిగుంట : పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆదివారం ఆల్ ఇండియా రైల్వే పెన్షనర్స్ డేను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ డిమాండ్లను పూర్తి చేయాలని వారు కోరారు. ఎస్‌టి సంజీవరాయప్ప, చీఫ్ అడ్వైజర్ ఆజీ డివిజనల్ సెక్రటరీ సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ గుంటకల్ డివిజన్, కే.కళాధర్ అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ ఏఐఆర్ఆర్ఎఫ్, రేణిగుంట రైల్వే డాక్టర్ అవినాష్, రేణిగుంట కెనరా బ్యాంకు మేనేజర్ ఎన్ శివశంకర్ ఎల్‌గోపి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పెన్షనర్లనుద్దేశించి ఉద్దేశించి వారు మాట్లాడూతూ వారి డిమాండ్లను వెంటనే అమలు చేయాలని తెలియజేశారు.

ఉచిత వైద్య సేవలు

ప్రజాశక్తి-కేవిబిపురం: మండలంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో ఆదివారం తిరుపతి రమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు మార్కెటింగ్ మేనేజర్ రంగనాథం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరానికి సుమారు 200 మంది రోగులకు వైద్య పరీక్షలు అందజేసి 97 మంది రోగులకు మెరుగైన వైద్య పరీక్షలు కోసం తిరుపతి రమాదేవి హాస్పిటల్‌కు రెఫర్ చేసినట్లు ఆయన తెలిపారు. హాస్పిటల్‌కి వచ్చే ప్రతి రోగికి తమ సొంత ఖర్చుతోనే వైద్య పరీక్షలు మందులు అందజేసి వాళ్ల రోగం నయమయ్యాక తమ తమ ఇళ్లకు పంపిస్తామని ఆయన తెలిపారు.

ఫర్నిచర్ షాప్‌లో పాము

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని స్థానిక ఆర్‌డియం గేట్ నారాయణవనం రోడ్డు దగ్గర అరుణా ఎంటర్ ప్రైజెస్ షాపులోకి ఆదివారం నాగుపాము దూరి హల్చల్ చేసింది. వెంటనే షాప్ యజమాని అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న స్నేక్ స్నాచర్ శ్రీకాంత్ వెంటనే అక్కడికి చేరుకుని పామును సురక్షితంగా పట్టుకొని అటవీప్రాంతంలో విడిచిపెట్టారు.

'టీడీపీతోనే సుపరిపాలన'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: టీడీపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందుతుందని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు అన్నారు. పట్టణంలోని పదో వార్డ్ లో ఆదివారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. సంక్షేమ పథకాల పేరిట జగన్ ప్రభుత్వం ప్రజల్ని మోసం చేస్తుందంటూ విజయ్ కుమార్ నాయుడు మండిపడ్డారు. దశరథాచారి, కంఠా రమేష్ పాల్గొన్నారు.

సుఫియా సుల్తానాకు డాక్టరేట్ ప్రదానం



ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ బయోసైన్స్ అండ్ సెరికల్చర్ విభాగం పరిశోధన విద్యార్థిని సుఫియా సుల్తానాకు డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆ విభాగం ఆచార్యులు శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ బయోసైన్స్ అండ్ సెరికల్చర్ విభాగం పరిశోధన విద్యార్థిని సుఫియా సుల్తానాకు డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆ విభాగం ఆచార్యులు ప్రొఫెసర్ డి.యం.మమత మార్గదర్శకంలో ' స్టడీస్ ఆన్ ద డెవలప్‌మెంట్ అండ్ ఇంపాక్ట్ ఆఫ్ సిల్క్ బయోమాటిరియా ఫర్ ఆక్సెలెరతెడ్ టిష్యు హీలింగ్' అనే అంశంపై పరిశోధన గ్రంధం సమర్పించినందుకు ఆమెకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

వక్ఫ్‌బోర్డు ఆస్తులను ఆదాయ మార్గంలోకి తీసుకొస్తా : చైర్మన్


మాట్లాడుతున్న తిరుపతిజిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్

ప్రజాశక్తి - వెంకటగిరి: వక్ఫ్‌బోర్డు ఆస్తులను ఆదాయ మార్గంలోకి తీసుకొని వస్తానని తిరుపతిజిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ సిరాజ్ తెలిపారు. ఆదివారం వెంకటగిరిలోని జామియా మసీదు పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వక్ఫ్‌బోర్డు స్థలాలను గుర్తించి అవసరమైన చోట షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మిస్తానని తెలియ జేశారు. అభివృద్ధి పనులను గుర్తించి ప్రభుత్వం నిధులు సమీకరిస్తానని తెలియజేశారు. ఈ స్థాయికి తనను తీసుకొచ్చిన నాయకులకు, కార్యకర్తలు, ముస్లిం సోదరులను ఎప్పటికి రుణపడి ఉంటానని తెలిపారు. అనంతరం వక్ఫ్‌బోర్డు డైరక్టర్ తాజుద్దీన్ మాట్లాడుతూ వెంకటగిరిలో జామియా మసీదు సమస్యలను చైర్మన్ సహకారంతో పరిష్కార మార్గం చూపుతానని తెలియజేశారు. అనంతరం నూతనంగా ఎన్నుకున్న వక్ఫ్‌బోర్డు చైర్మన్, డైరక్టరును జామియ మసీదు పెద్దలు శాలువలతో సత్కరించారు.

SRI PADMAVATI MAHILA VISVAVIDYALAYAM, TIRUPATI.
(Women's University)
e-Procurement Short Tender Notice
NIT No. 07/SPMVV/ES/A2/2022-23 Date. 18.12.2022
Short tenders are invited for one civil work in Sri Padmavati Mahila Visvavidyalayam Tirupati.

Bid document down loading start date	: 19.12.2022 at 3.00 PM
Bid document down loading end date	: 26.12.2022 at 3.30 PM
Last date & time for receipt of bids	: 26.12.2022 up to 4.00 PM
Price bid (Financial bid) opening date	:27.12.2022 at 11.30 AM

Further details can be seen at Ape-procurement plot form in and University website www.spmvv.ac.in.
REGISTRAR


అనుమానాస్పద స్థితిలో..
గుర్తు తెలియని వృద్ధుడు మృతి

ప్రజాశక్తి-రేణిగుంట: మండలంలోని గాజులమండ్యం పంచాయతీ చెరువువద్ద ఆదివారం అనుమానాస్పద స్థితిలో గుర్తు తెలియని సుమారు (55) సంవత్సరాలు కలిగిన వృద్ధుడు మృతి చెందినట్లుగా గాజుల మండ్యం పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గాజుల మండ్యం చెరువు వద్ద వృద్ధుడు మృతి చెందినట్లు స్థానికులు సమాచారం ఇచ్చారన్నారు. మృతుడు మృతి చెంది రెండు మూడు రోజులు అయిఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడు తెల్ల గీతల షర్టు కాఫీ కలర్ లుంగి ధరించి ఉన్నాడు. అంతకుమించి మృతుడు వద్ద ఎటువంటి ఆధారాలు లభించలేదన్నారు. మృతుడు వివరాలు తెలిస్తే గాజులుమండ్యం పోలీసులను 94409 00728 సంప్రదించాలని కోరారు. గాజుల మండ్యం ఎస్ఐ ధర్మారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని శవం వెలికితీత

ప్రజాశక్తి -సత్యవేడు: తిరుపతి జిల్లా సత్యవేడు మండలం ఆంబాకం సమీపంలో తెలుగుగంగ నీటిలో కొట్టుకుపోతున్న మహిళా శవాన్ని పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఆదివారం వెలికి తీశారు. గంగనీటిలో కొట్టుకుపోతున్న గుర్తుతెలియని శవం సంఘటనపై సామాజిక మాధ్యమంలో పోస్టురావడంతో వెనువెంటనే స్థానిక ఎస్ఐ పురుషోత్తం రెడ్డి స్పందించారు. పోలీసుల స్పందనకు వందనాలు..ఈ నేపథ్యంలో ఎస్ఐ పురుషోత్తమ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు రెడ్డి ప్రకాష్, గోవిందయ్య తదితరులు సంఘటనా స్థలం చేరుకున్నారు. అదే సమయంలో సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది పిచ్చండి గోవిందయ్య కాశీచంద్ర, శివ బృందం గంగనీటిలో కొట్టుకుపోతున్న మహిళా శవాన్ని వెలికి తీసి గట్టుపై ఉంచారు. గుర్తుతెలియని శవం కుళ్ళిపోవడం ఎముకలు బయటపడడంతో ముఖం కూడా గుర్తుపట్టలేని విధంగా మారింది. ఈ నేపథ్యంలో వైద్యులు సంఘటనా స్థలం చేరుకుని అక్కడే పోస్టుమార్టం నిర్వహించారు.

మైనారిటీల హక్కులపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న సీనియర్ న్యాయవాది సురేష్ బాబు

ప్రజాశక్తి- పుత్తూరుటౌన్: మైనారిటీ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సీనియర్ న్యాయవాది గాలి సురేష్ బాబు పేర్కొన్నారు. ఆదివారం పుత్తూరు ఎన్జీవో కాలనీ ఎదురుగా మసీదు ఆవరణంలో మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో పుత్తూరు సీనియర్ సివి జడ్జి రాఘవేంద్ర ఆదేశాల మేరకు మైనారిటీ దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది సురేష్ బాబు మాట్లాడుతూ మైనారిటీలు వారి హక్కులను అవగాహన కలిగించుకోవాలని భారతదేశంలో ముఖ్యంగా ముస్లింలు, బుద్ధులు, సిక్కులు, క్రిస్టియన్లు, బౌద్ధులు, జైన్లు, మైనారిటీలుగా పరిగణిస్తారని వారి హక్కులను తెలుసుకోవాలని అన్నారు. భారతదేశ అనుగుణంగా ముస్లింలు, క్రైస్తవులు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్టు అమీనా, ముస్లిం మైనార్టీ యువకులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి : పట్టణంలోని పానగల్ జంలేషా పీర్‌దర్గా వద్ద ఆదివారం మైనార్టీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మైనార్టీల హకులపై అవగాహన కల్పించారు. న్యాయ వాదులు రాజేశ్వరరావు, గరికపాటి రమేష్ మాట్లాడుతూ మైనారిటీ హక్కులు, జాతి, తరగతి, మత, భాష, లింగ సమస్యలపై చర్చించారు.

'నీట్'లో డాక్టర్ వేలూరు గౌతమ్ ప్రతిభ


గౌతమ్‌ను అభినందిస్తున్న ఉస్మానియా జనరల్ హాస్పిటల్ డాక్టర్ బి. నాగేందర్

ప్రజాశక్తి - పుత్తూరుటౌన్ :

నీట్ సూపర్‌స్పెషాలిటీ 2022 సంవత్సరానికి సర్జికల్ గ్రూప్ ఆలిండియా 30వ ర్యాంకు పుత్తూరుకు చెందిన డాక్టర్ వేలూరు గౌతం సాధించాడు. డాక్టర్ బి. నాగేందర్ సూపరింటెండెంట్ ఆఫ్ ఉస్మానియా జనరల్ హాస్పిటల్ వారు గౌతమ్, కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. అలాగే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లివర్ అండ్ బిలియరీ సైన్సెస్ న్యూఢిల్లీలో ఎం.సి హెచ్ హెపాటో ప్రాంక్రియాటో బిలియరీ సర్జరీ బ్రాంచ్‌లో సీటు పొందారు. ఇతను ఎంబిబిఎస్ గాంధీ మెడికల్ కాలేజీ హైదరాబాద్ 2012 - 2018లో విద్యను అభ్యసించాడు. అనంతరం యం.యస్ ఉస్మానియా మెడికల్ కాలేజీ హైదరాబాద్ 2019 - 2022లో పూర్తి చేసాడు. గౌతమ్ తండ్రి డాక్టర్ శ్రీనివాసులు తల్లి డాక్టర్ హైమావతి పుత్తూరులో శ్రీవెంకటేశ్వర నర్సింగ్ హోమ్‌ను నడుపుతున్నారు. పుత్తూరు పట్టణంలోని, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ రవి రాజ్, డాక్టర్ శ్రీధర్ రాజ్, బోన్ సెట్టర్ చంద్రశేఖర్ రాజు, డాక్టర్ లోకనాథం డాక్టర్ ముని రాజా,మిత్రులు నైనెరి విక్కిరాయిల్ తదితరులు అభినందనలు తెలియజేశారు.

IN THE HIGH COURT OF JUDICATURE OF ANDHRA PRADESH: AT AMARAVATHI
TRCMP.No 240 of 2022
Between:
Gabbireddy Sudheshna
W/O,Duvvuru Sujith Kumar Reddy ,
Aged about 32 years, Occ : Housewife ,
R/O, H.NO. 12 — 622 , Kota Street
,Proddatur Town, Kadapa — 516360.
...Petitioner
And
Duvvuru Sujith Kumar Reddy S/o, Late Ranga Reddy , Aged about 33 years, Hindu , Occ : Private Employee, R/o, Mangala Kandriga Village, Chittamuru Mandal , SPSR Nellore District .
...Respondent
Notice to
Duvvuru Sujith Kumar Reddy ,
S/O,Late Ranga Reddy,
Aged about 33 years ,Hindu ,
Occ: Private Employee, R/O,
Mangala Kandriga Village , Chittamuru Mandal, SPSR Nellore District.
NOTICE
It is submitted that TRCMP bearing No 240 of 2022 is filed before the Honble High Court of Andhra Pradesh, At Amaravathi by GABBIREDDY SUDHESHNA,W/O DUVVURU SUJITH KUMAR REDDY against respondent DUVVURU SUJITH KUMAR REDDY, praying the Honble High Court to withdraw the FCOP NO.145 /2021 Pending on the file of Honble Family Court Judge, at Nellore filed by DUWURU SUJITH KUMAR REDDY and transfer the same to the court of the Honble Family court or any other competent court having jurisdiction at Proddutur, Kadapa District. The matter came up Before Honble High court of A.P for admission and notices were ordered to the respondent but notices were not served. On 13-12-2022 the matter again got listed before Honble High Court Of A.P in court hall no 25. As notices were not being served the Rouble 1-figh court has permitted us to serve notice to the respondent in the above TRCMP 240 of 2022 ie to DUVVURU SUJITH KUMAR REDDY through paper publication in Prajashakthi edition and posted the matter to 24-1-2023. Hence the respondent is herein by informed to appear either in person or through a counsel in the above said TRCIvIP before the Honble High court of Andhra Pradesh on 24-1-2023 and contest the case or else the Matter will be decided exparte.
V. NITFSH
ADVOCATE BSL, LLB, MA, LLM
flatNo.207, Luxury Royal Apartment, Near Bharat Meta Statue, Tadepalty, and Repalle Road, Andhra Pradesh.
CELL : 9848487687, 9441052933